సాక్షి
తూర్పుగోదావరి
శనివారం । 3 । ఆగస్టు । 2024



ఇంటి నుంచే చదువు.. అందరికీ అనువు


రెగ్యులర్‌గా చదువుకోని వారికి ఇంటి దగ్గరే ఉంటూ చదువుకునే అవకాశం ఏపీ సార్వత్రిక విద్యాపీఠం కల్పిస్తోంది. - 8లో▸



యర్నగూడెంలో అగ్నిప్రమాదం

దేవరపల్లి మండలం యర్నగూడెంలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో రెండు కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. రూ.4 లక్షల ఆస్తినష్టం వాటిల్లింది. - 8లో▸


డెల్టాలకు 8,800 క్యూసెక్కులు



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి గోదావరి డెల్టా కాలువలకు శుక్రవారం 8,800 క్యూసెక్కుల నీటిని వదిలారు. తూర్పు డెల్టాకు 3,800, మధ్య డెల్టాకు 1,000, పశ్చిమ డెల్టాకు 4,000 క్యూసెక్కులు విడుదల చేశారు.

పింఛన్.. తుంచెేన్!

- సామాజిక భద్రతా పింఛన్లలో భారీగా కోత
- జూలై నెలలో 2,44,302 మందికి పంపిణీ
- ఆగస్టులో 2,40,595కు తగ్గిన పింఛన్లు
- 3,707 మంది లబ్ధిదారులపై వేటు
- ఆందోళన చెందుతున్న పండుటాకులు





రాజమహేంద్రవరం రాజేంద్ర నగర్ సచివాలయం వద్ద పెన్షన్ కోసం చూస్తున్న మహిళలు

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): అధికార పగ్గాలు చేపట్టగానే సామాజిక భద్రతా పింఛన్లను రూ.4 వేలకు పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఇప్పుడు దానిని బరువుగా భావిస్తున్నారా అంటే అవుననే అంటున్నారు పలువురు పేదలు. ఇందులో భాగంగానే వివిధ కారణాలతో లబ్ధిదారుల సంఖ్యను క్రమంగా కుదిస్తున్నారని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలవుతోంది. రెండో నెల వచ్చేసరికే జిల్లాలో పింఛన్ల లబ్ధిదారులపై భారీగానే వేటు వేశారు. సార్వత్రిక ఎన్నికల ముందు వరకూ జిల్లావ్యాప్తంగా వివిధ సామాజిక భద్రతా పింఛన్ల లబ్ధిదారులు 2,44,302 మంది ఉండేవారు. కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన రెండో నెలలోనే ఈ సంఖ్య 2,40,595కి పడిపోయింది. అధికారిక లెక్కలు పరిశీలిస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 3,707 మంది పింఛన్ల లబ్ధిదారులపై వేటు పడిందని అర్థమవుతోంది. అయితే ఈ తగ్గింపునకు సాంకేతిక కారణాలున్నాయని, కొంత మందికి సర్వర్‌లో సమస్య ఉందని, మరి కొంత మందికి వచ్చే నెల నుంచి వస్తాయని, ఇంకొందరికి మరో కారణమని చెబుతూ అధికారులు తంటాలు పడుతున్నారు.

భారం తగ్గించుకోవడానికేనా!

ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబు అలవి కాని హామీలు గుప్పించారు. ఇందులో భాగంగానే తాము అధికారంలోకి వస్తే సామాజిక భద్రత పింఛన్లు రూ.4 వేలకు పెంచుతామని ఉమ్మడి మేనిఫెస్టోలో టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. అలాగే, అధికారంలోకి వచ్చిన తర్వాత అలాగే పెంచారు కూడా. ఇంకేం సీన్ బ్రహ్మాండంగా ఉందని లబ్ధిదారుల్లో చాలా మంది మురిసిపోయారు. ఇక్కడ సీన్ కట్ చేస్తే.. ఇప్పటికే సూపర్-6 అంటూ ఊరూవాడా ఊదరగొట్టిన పథకాలను అధికారంలోకి వచ్చి రెండు నెలలయినా కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదు. దీనిపై ప్రజల్లో నెమ్మదిగా అసంతృప్తి మొదలవుతోంది. అసెంబ్లీ సాక్షిగా సూపర్-6 అంటే భయం వేస్తోందంటూ చంద్రబాబు ప్రకటించడంతో జనం విస్తుపోతున్నారు. అనేక సందర్భాల్లో ఆర్థిక పరిస్థితి బాగోలేదు.. ఖజానా ఖాళీ.. ప్రజలు కూడా అర్థం చేసుకోవాలి.. అంటూ ముఖ్యమంత్రి తనదైన శైలిలో సన్నాయినొక్కులు ఆరంభించారు. క్రమంగా ఒక్కో హామీని రకరకాల సాకులతో పక్కన పెట్టేస్తున్నారు. ఈ క్రమంలోనే రకరకాల కారణాలతో సామాజిక భద్రతా పింఛన్లకు కూడా నెమ్మదిగా ఎసరు పెడుతున్నారు. పింఛన్ల పెంపు ఆర్థికంగా భారమవుతోందని భావిస్తున్న ప్రభుత్వం క్రమంగా లబ్ధిదారుల సంఖ్యలో కోత పెడుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రజానుకూల విధానాన్ని తుంగలో తొక్కి..

గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో కులం, మతం, వర్గం, రాజకీయ పార్టీ అనేది చూడకుండా.. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ పూర్తి పారదర్శకంగా పింఛన్లు పంపిణీ చేసేవారు. తూర్పు తెల్లవారకుండానే తలుపుతట్టి మరీ వలంటీర్ల ద్వారా పింఛన్ మొత్తాలను లబ్ధిదారుల చేతికి అందించే వారు. తద్వారా నూరు శాతం పింఛన్‌దారులకు లబ్ధి చేకూర్చేవారు. రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధుల ప్రమేయం లేకుండా జరిగిన ఈ ప్రక్రియను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తిగా తుంగలో తొక్కేసింది. నేడు తెలుగు తమ్ముళ్ల ప్రమేయం లేకుండా పింఛన్ల పంపిణీ జరగడం లేదు.

కోత పెడుతున్నారిలా..

మరోవైపు వైఎస్సార్ సీపీ సానుభూతిపరుల పింఛన్లకు రకరకాల సాకులతో కోత పెట్టేస్తూ.. పింఛన్‌దార్ల సంఖ్యను తగ్గించుకునేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. టీడీపీకి అనుకూలంగా లేరనే కారణంతో, కూటమికి ఓటు వేయలేదనే అనుమానాలతో కొందరి పేర్లు తప్పించాలని భావిస్తోంది. స్థానిక నేతల సహాయంతో అటువంటి వారి జాబితాను రహస్యంగా సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటువంటి కారణాలతోనే ఈ రెండు నెలల్లో కొంత మంది లబ్ధిదారులను తప్పించారనే ఆరోపణలు వస్తున్నాయి. ఏ కారణంతోనైనా మూడు నెలలు పింఛన్లు తీసుకోలేకపోయినా అన్నీ కలిపి ఇచ్చేస్తామని ఎన్నికల్లో చంద్రబాబు చెప్పారు. తీరా అధికారంలోకి వచ్చాక గత నెలలో పింఛన్లు తీసుకోని వారికి ఈ నెలలో కూడా ఇవ్వలేదని తెలుస్తోంది. మరోవైపు ఇతరత్రా నిబంధనలు సైతం మరింత కఠినతరం చేసి లబ్ధిదారుల సంఖ్యను తగ్గించాలనే ప్రయత్నాల్లో ప్రభుత్వం ఉన్నట్టు చెబుతున్నారు. ఇప్పటికే ఈ ప్రక్రియ అనధికారికంగా ప్రారంభించినట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించిన విధివిధినాలు ప్రకటించే అవకాశాలున్నాయనే అధికార వర్గాల్లో జరుగుతోంది.

నియోజకవర్గాల వారీగా రెండు నెలల్లో లబ్ధిదారుల సంఖ్య తగ్గిందిలా..

నియోజకవర్గం	జూలైలో లబ్ధిదారులు	ఆగస్టులో లబ్ధిదారులు
అనపర్తి	30,260	30,105
గోపాలపురం	32,058	31,887
జగ్గంపేట	10,701	10,639
కొవ్వూరు	31,716	31,586
నిడదవోలు	35,818	35,744
రాజమహేంద్రవరం అర్బన్	29,436	29,214
రాజమహేంద్రవరం రూరల్	32,006	31,801
రాజానగరం	39,777	39,599
ఏఆర్‌టీ(పీఎల్‌హెచ్‌ఐవీ)	2,531	
మొత్తం	2,44,302	2,40,595

న్యూస్‌రీల్

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం



తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వరరావు

రాజమహేంద్రవరం రూరల్: తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. ఈ నెల 8వ తేదీ వరకూ జరిగే తల్లిపాల వారోత్సవాలపై తన కార్యాలయంలో శుక్రవారం ఆయన వైద్యాధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పుట్టిన గంటలోనే బిడ్డకు తల్లి నుంచి వచ్చే ముర్రుపాలు పట్టించాలన్నారు. ఇవి బిడ్డకు అమృతం లాంటివని, సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడతాయని చెప్పారు. పిల్లలకు మొదటి ఆరు నెలలు తల్లి పాలే ఆహారంగా ఇవ్వాలని, వాటివల్ల న్యుమోనియా, అతిసార వంటి వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని అన్నారు. అనంతరం తల్లి పాల ప్రాధాన్యాన్ని తెలిపే పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల పరిధిలో తల్లి పాల వారోత్సవాల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఆవ వాంబే కాలనీలోని అర్బన్ పీహెచ్‌సీని సందర్శించి, తల్లి పాల వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఆయన వెంట ప్రోగ్రాం అధికారులు డాక్టర్ షమ్మీ కుమార్, డాక్టర్ హరిచంద్ర ప్రసాద్, డాక్టర్ నిశాంత్, ఎంపీహెచ్ఈఓ బాపిరాజు ఉన్నారు.


సచివాలయ ఉద్యోగి సస్పెన్షన్

నిడదవోలు రూరల్: సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు నిరాకరించిన నిడదవోలు మండలం గోపవరం హార్టికల్చర్ అసిస్టెంట్ కె.మహిమను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీఓ జేఏ ఝాన్సీ శుక్రవారం ఈ విషయం తెలిపారు. ఈ నెల 1వ తేదీన పింఛన్లు పంపిణీ చేయాలనే ప్రభుత్వ ఆదేశాలను మహిమ ధిక్కరించారని పంచాయతీ కార్యదర్శి ఎస్.శ్రీనివాస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపి మహిమను సస్పెండ్ చేశారని ఎంపీడీఓ తెలిపారు.

104 కౌంటర్లలో బియ్యం, కందిపప్పు అమ్మకాలు

రాజమహేంద్రవరం రూరల్: జిల్లావ్యాప్తంగా 104 చోట్ల రైతుబజార్లు, ప్రత్యేక కౌంటర్ల ద్వారా తక్కువ ధరకు బియ్యం, కందిపప్పు విక్రయిస్తున్నామని ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు తెలిపారు. మిల్లర్లతో కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కౌంటర్ల ద్వారా కిలో దేశవాళీ కందిపప్పు రూ.150కి, స్టీమ్డ్ బియ్యం రూ.47కు విక్రయిస్తున్నామని చెప్పారు. రాజమహేంద్రవరం అర్బన్‌లో 47, రాజమహేంద్రవరం రూరల్‌లో 21, నిడదవోలు 12, అనపర్తి 5, కోరుకొండ 4, గోకవరం, ఉండ్రాజవరాల్లో చెరో 3, నల్లజర్ల, కొవ్వూరు, తాళ్లపూడిల్లో తలొక 2, సీతానగరం, రాజానగరం, రంగంపేట, చాగల్లు, దేవరపల్లి, పెరవలి గ్రామాల్లో తలొకటి చొప్పున ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని వివరించారు. జిల్లాలో పౌర సరఫరాలు, తూనికలు – కొలతల శాఖల అధికారులు సంయుక్తంగా రైస్ షాపులపై దాడులు నిర్వహించారన్నారు. బ్రాండ్‌ల వారీగా ధరల పట్టిక లేనందున, ఎంఆర్‌పీ ముద్రించనందున, బియ్యం బస్తాల్లో తూకం తక్కువగా ఉండటం వంటి కారణాలతో రాజమహేంద్రవరం అర్బన్‌లో 5 షాపులపై కేసులు నమోదు చేశామని తెలిపారు. జిల్లాలోని వ్యాపారులందరూ బ్రాండ్‌ల వారీగా ధరల పట్టిక ప్రదర్శించాలని నరసింహులు స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి పి.విజయ భాస్కర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి.రాధిక తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సమాఖ్య జిల్లా యువజన అధ్యక్షుడిగా కోడూరి



కోడూరి సాయికిరణ్‌శర్మ

ఉండ్రాజవరం: పురోహిత బ్రాహ్మణ సమాఖ్య జిల్లా యువజన అధ్యక్షుడిగా మండలంలోని తాడిపర్రు గ్రామానికి చెందిన కోడూరి సాయి విశ్వనాథ్ మణికంఠ కిరణ్ శర్మ నియమితులయ్యారు. విశాఖపట్నం శిల్పారామంలో ఇటీవల జరిగిన సమాఖ్య సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు యామిజాల నరసింహమూర్తి, అధ్యక్షుడు పొదిలి నారాయణమూర్తి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయనను సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షుడు జోస్యుల సుబ్రహ్మణ్యం, అధ్యక్షుడు సీతారామశాస్త్రి, మండల కార్యదర్శి ఆకెళ్ల శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

శాంతించిన వరద గోదారి

ధవళేశ్వరం వద్ద ప్రమాద హెచ్చరికల ఉపసంహరణ

కాటన్ బ్యారేజీ నుంచి విడుదలవుతున్న మిగులు జలాలు



ధవళేశ్వరం: ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 11 రోజులుగా ఉగ్రరూపం దాల్చిన గోదావరి ఎట్టకేలకు శాంతించింది. బ్యారేజీ వద్ద నీటిమట్టం శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంటకు 11.70 అడుగులకు తగ్గడంతో మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. అనంతరం ప్రవాహం మరింత తగ్గుతూ రాత్రి 8 గంటలకు 10.40 అడుగులకు నీటిమట్టం చేరింది. బ్యారేజీ నుంచి 8,20,592 క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడిచిపెట్టారు. భద్రాచలం వద్ద కూడా గోదావరి నీటి మట్టం 33.90 అడుగులకు తగ్గింది. కాళేశ్వరంలో 8.20, పేరూరులో 12.72, దుమ్ముగూడెంలో 9.66, కూనవరంలో 16.54, కుంటలో 8.68, కొయిదాలో 23.39, పోలవరంలో 11.55, రాజమహేంద్రవరం రైల్వే బ్రిడ్జి వద్ద 15.63 మీటర్లుగా నీటిమట్టాలు నమోదయ్యాయి.

సీఐలకు స్థానచలనం

- 41 మంది బదిలీ
- ఏలూరు రేంజ్ ఐజీ ఉత్తర్వులు



ఏలూరు టౌన్/కంబాలచెరువు (రాజమహేంద్రవరం): ఏలూరు పోలీస్ రేంజ్ పరిధిలోని ఆరు జిల్లాల్లో భారీగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ల(సీఐ)ను బదిలీ చేస్తూ ఐజీ జీవీజీ అశోక్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో పని చేస్తున్న 41 మంది సీఐలకు స్థానచలనం కలిగింది. తూర్పు గోదావరి జిల్లాలో బదిలీ అయిన వారు..

పేరు	ప్రస్తుతం	బదిలీ
పి.విశ్వం	దిశ, ఏలూరు	కొవ్వూరు టౌన్
వి.జగదీశ్వరరావు	కొవ్వూరు టౌన్	ఆకివీడు
జి.మధుబాబు	పోలవరం	రాజమహేంద్రవరం–3
ఎస్‌పీ వీరయ్యగౌడ్	రాజమహేంద్రవరం–3	వీఆర్, ఏలూరు రేంజ్
కె.విజయబాబు	సీసీఎస్–1, రాజమహేంద్రవరం	కొవ్వూరు రూరల్
పి.శ్రీనివాసరావు	కొవ్వూరు రూరల్	వీఆర్, ఏలూరు రేంజ్

నేటి నుంచి వైద్య, విజ్ఞాన సదస్సు

రాజానగరం: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యాన స్థానిక జీఎస్ఎల్ వైద్య కళాశాలలో శనివారం సాయంత్రం వైద్య విజ్ఞాన సదస్సు ప్రారంభం కానుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభిస్తారు. ఏపీ, తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది జనరల్ మెడిసిన్ ఫిజీషియన్లు ఈ సదస్సుకు హాజరవుతారని ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సోమనాథ్‌దాస్ తెలిపారు.

శాంతిభద్రతలు పరిరక్షించాలి



టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న ఎస్పీ నరసింహ కిషోర్

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): సమాజంలో ఎటువంటి గొడవలూ జరగకుండా శాంతిభద్రతల పరిరక్షణే ప్రథమ కర్తవ్యంగా పోలీసులు పని చేయాలని జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఆదేశించారు. స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ కౌంటర్, రికార్డులను పరిశీలించారు. నమోదైన కేసులపై ఆరా తీశారు. వాటికి సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్టేషన్‌లో సీసీ కెమెరాలను పరిశీలించి వాటి పని తీరు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ భౌతిక స్వరూపం, స్థితిగతులు, నేరాలపై ఎస్పీకి మ్యాప్ ద్వారా సౌత్ జోన్ డీఎస్పీ అంబికా ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిషోర్ మాట్లాడుతూ సమష్టి కృషి, సమన్వయంతో మద్యం, గంజాయి, సారా అక్రమ రవాణాను నియంత్రించాలని పోలీసులను ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు కొత్త చట్టాలను వివరించారు. సిబ్బందికి ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకుని రావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టూటౌన్ ఇన్‌స్పెక్టర్ వి.శ్రీనివాసరావు, ధవళేశ్వరం ఇన్‌స్పెక్టర్ వినయ్ మోహన్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్‌లు, టూటౌన్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

4జీ సేవలకు అప్‌డేట్ అవ్వాలి



బైక్ ర్యాలీ చేస్తున్న బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): ఇప్పటి వరకూ 2జీ, 3జీ సేవలు పొందుతున్న బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు 4జీ సేవలకు అప్‌డేట్ కావాలని బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ పలివెల రాజు అన్నారు. 4జీ సేవలపై వినియోగదారులకు అవగాహన కల్పించే లక్ష్యంతో బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు శుక్రవారం నగరంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, బీఎస్ఎన్ఎల్ అతి తక్కువ ధరలకే సేవలు అందిస్తూ, పూర్వ వైభవం తిరిగి పొందుతోందని, ఈ తరుణంలో వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకే ఈ ర్యాలీ చేపట్టామని చెప్పారు. 4జీ సర్వీసులు ఆరంభించిన సందర్భంగా ఈ నెల 10వ తేదీలోగా కస్టమర్ సర్వీస్ సెంటర్లకు, మేళాలకు బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు వచ్చి, తమ 2జీ, 3జీ సిమ్ కార్డులను 4జీకి తప్పనిసరిగా మార్చుకోవాలని కోరారు. ప్రైవేట్ సంస్థలు రీచార్జి ధరలను అధికంగా పెంచడం వినియోగదారులకు భారంగా మారిందని, తమ టారిఫ్‌లు మాత్రం అందరికీ అందుబాటులో ఉంచామని చెప్పారు. బీఎస్ఎన్ఎల్‌లోకి మారే వినియోగదారుల కోసం సర్వీస్ సెంటర్లతో పాటు మేళాలు కూడా నిర్వహిస్తున్నామని రాజు తెలిపారు.

పెళ్లిబృందాలను బాధకుండా..

- రత్నగిరిపై వివాహాలకు ఆస్థాన పురోహితులు, నాయీబ్రాహ్మణులు
- సముచిత పారితోషికాలతో చేసేలా దేవస్థానం ఏర్పాటు
- ఫోన్ నంబర్లతో ఫ్లెక్సీలు
- నూతన విధానంపై భిన్నాభిప్రాయాలు



రత్నగిరిపై వివాహాలు (ఫైల్)

అన్నవరం: సత్యదేవుని సన్నిధిలో పెళ్లి బృందాల నుంచి పురోహితులు, మంగళవాయిద్యాలు వాయించే నాయీబ్రాహ్మణులు ఎక్కువ మొత్తం ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తున్నారనే విమర్శల నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు దేవస్థానం అధికారులు కొత్త పద్ధతి ప్రవేశపెట్టారు. వివాహాలు చేయించే బ్రాహ్మణులను.. మంగళవాయిద్యాలు వాయించే నాయీబ్రాహ్మణులను గుర్తించి, వారి పేర్లు, ఫోన్ నంబర్లుతో దేవస్థానంలో పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ నూతన విధానంపై పురోహితులు, నాయీబ్రాహ్మణులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

పురోహితులు, నాయీబ్రాహ్మణుల ఎంపిక

సత్యదేవుని సన్నిధిలో జరిగినన్ని వివాహాలు మరే ఇతర చోట్లా జరగవంటే అతిశయోక్తి కాదు. రత్నగిరిపై ఏటా 5 వేలకు పైగా వివాహాలు జరుగుతూ ఉంటాయి. సత్యదేవుని సన్నిధిలో వివాహాలు చేసుకుంటే తమ పిల్లల కాపురాలు నిండు నూరేళ్లూ చల్లగా ఉంటాయని భక్తులు నమ్ముతారు. దీంతో దేశం నలుమూలల నుంచీ ఇక్కడ వివాహాలు చేసుకునేందుకు పెళ్లిబృందాలు వస్తుంటారు. వీరి నుంచి పెళ్లిళ్లు చేయించే పురోహితులు, మంగళవాయిద్యాలు వాయించే నాయీబ్రాహ్మణులు ఎక్కువ మొత్తాలు వసూలు చేస్తున్నారనే విమర్శ బలంగా వినిపిస్తోంది. దీనికి చెక్ పెట్టాలనే ఉద్దేశంతో దేవస్థానం కొత్త ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా వ్రత విభాగంలో పని చేస్తున్న పురోహితుల్లో వివాహాలు చేయించే 57 మంది బ్రాహ్మణులను ఎంపిక చేసింది. అలాగే, కేశఖండన శాలలో పని చేస్తున్న నాయీబ్రాహ్మణుల్లో వివాహాలకు మంగళ వాయిద్యాలు వాయించే 35 మందిని కూడా ఎంపిక చేసింది. వారి పేర్లు, ఫోన్ నంబర్లతో దేవస్థానంలో పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పురోహితులు, నాయీ బ్రాహ్మణులు అవసరమైన పెళ్లి బృందాలు ఆ ఫ్లెక్సీల్లో ఉన్న వారికి ఫోన్ చేస్తే, వారు దేవస్థానం నిర్ణయించిన మొత్తం తీసుకుని వివాహాలు జరిపిస్తారని అధికారులు తెలిపారు.

కొత్త విధానంపై సందేహాలెన్నో..

దేవస్థానం ప్రవేశపెట్టిన ఈ నూతన విధానంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆ ఫ్లెక్సీల మీద పురోహితులకు, నాయీబ్రాహ్మణులకు ఎంత మొత్తం చెల్లించాలనేది ప్రచురించలేదు. దేవస్థానం నిర్ణయించిన మొత్తాలకే వారు వివాహాలు చేయించాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఎక్కువ మొత్తం డిమాండ్ చేస్తే దేవస్థానం అధికారులకు ఫిర్యాదు చేసేలా ఏర్పాట్లు చేశారని అంటున్నారు. అయితే పురోహితులకు, నాయీబ్రాహ్మణులకు ఎంత మొత్తం చెల్లించాలో ఆ ఫ్లెక్సీల్లో పేర్కొనలేదు. ఒక్కో సామాజిక వర్గానికి వివాహ తంతు ఒక్కో విధంగా ఉంటుందని, దానిని బట్టి పురోహితులు రేట్లు చెబుతారని అధికారులు అంటున్నారు.

గత ఏడాది అప్పటి ఈఓ చంద్రశేఖర్ ఆజాద్ కూడా సింగిల్ విండో పేరుతో పెళ్లికి సంబంధించిన అన్నీ దేవస్థానం నిర్ణయించిన ప్రకారమే జరగాలని ఆదేశించారు. ఈ మేరకు పురోహితులు, నాయీబ్రాహ్మణులు వివాహాలు చేసేందుకు టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించాలని నిర్ణయించారు. దీనిపై అప్పట్లో పెద్ద దుమారమే రేపారు. బ్రాహ్మణ సంఘాల ఫిర్యాదు మేరకు జనసేన పార్టీ అధ్యక్షుడు, ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా దీనిపై విమర్శలు గుప్పించారు. ఇప్పుడు తాజా విధానంపై అనేక విమర్శలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడేమంటారో చూడాలి.

అలాగైతే కష్టమే..

దేవస్థానం నిర్ణయించిన మొత్తాలకే వివాహాలు చేయించడం కష్టమేనని పురోహితులు, నాయీబ్రాహ్మణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. వ్రత పురోహితులు దేవస్థానంలో పారితోషికం పద్ధతిపై వ్రతాలు చేయించేందుకు మాత్రమే నియమితులయ్యారని అంటున్నారు. దేవస్థానం నిర్ణయించిన మొత్తానికి మాత్రమే వివాహం చేయించాలంటే ఎవరూ ముందుకు రారని, ఎక్కువ మొత్తం ఇచ్చే వివాహాలు చేయించేందుకే మొగ్గు చూపుతారని చెబుతున్నారు. అలాగే నాయీబ్రాహ్మణులు కూడా కేశఖండన శాలలో భక్తుల తలనీలాలు తీసేందుకు మాత్రమే నియమితులయ్యారని, వారు కూడా తప్పకుండా వివాహాలకు హాజరై దేవస్థానం నిర్ణయించిన మొత్తానికే మంగళవాయిద్యాలు వాయించాలంటే అయ్యే పని కాదని అంటున్నారు. ఒక వేళ దేవస్థానం దీనిపై కఠినంగా వ్యవహరిస్తే ఏదో ఒక కారణం చెప్పి పురోహితులు, నాయీబ్రాహ్మణులు వివాహాలకు గైర్హాజరయ్యే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. కొంత మంది అయితే వివాహానికి ఎంత మొత్తం నిర్ణయించారో చెప్పకుండానే తమ పేర్లు ఫ్లెక్సీలో పెట్టారని కూడా అంటున్నారు. ఇంకొంత మంది వివాహాలు చేయించే పురోహితుల పేర్లు అన్నీ కాకుండా కొంత మందివి మాత్రమే పెట్టారని ఆరోపిస్తున్నారు. మిగిలిన పురోహితులు ఇతర ప్రాంతాల్లో ఎక్కువ మొత్తాలకు వివాహాలు చేయించేందుకు ఇది వీలు కల్పిస్తుందని అంటున్నారు. ఏది ఎలా ఉన్నా నూతన విధానంలో పురోహితులు, నాయీబ్రాహ్మణులకు పెళ్లిబృందాలు ఇవ్వాల్సిన పారితోషికం వివరాలు కూడా ఫ్లెక్సీల్లో ముద్రించాలని పలువురు సూచిస్తున్నారు. అలాగే, వారు ఎక్కువ మొత్తం డిమాండ్ చేస్తే ఫిర్యాదు చేయాల్సిన వారి ఫోన్ నంబర్ కూడా ఫ్లెక్సీ మీద ముద్రించాలని అంటున్నారు. లేకుంటే ఈ విధానం దేవస్థానానికి ఇబ్బందికరంగా మారుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

క్లుప్తంగా

మద్యం తాగి బైక్ నడిపినందుకు జైలు

కాకినాడ లీగల్: మద్యం తాగి బైక్ నడిపిన కేసులో 12 మందికి రెండురోజులు జైలు శిక్ష, 23మందికి జరిమానా విధిస్తూ కాకినాడ మూడో స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వి.నరసింహారావు తీర్పు చెప్పారు. కాకినాడ ట్రాఫిక్–1, 2, కాకినాడ త్రీ టౌన్, తిమ్మాపురం, కాకినాడ టూటౌన్, సర్పవరం, సామర్లకోట, కరప పోలీసు స్టేషన్ పరిధిలో మద్యం సేవించి బైక్ వెళుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. శుక్రవారం కోర్టులో హాజరు పర్చగా 12 మందికి రెండు రోజులు జైలు శిక్ష, 23 మందికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

మరో కోర్టులో...
మద్యం తాగి బైక్ నడిపిన కేసులో ఐదుగురికి జరిమానా విధిస్తూ కాకినాడ ఒకటో స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ హెచ్.వీ రఘుభద్రుడు తీర్పు చెప్పారు. కాకినాడ వన్ టౌన్, కోరంగి పోలీసు స్టేషన్ పరిధిలో మద్యం సేవించి బైక్‌పై వెళ్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. శుక్రవారం కోర్టులో హాజరుపర్చగా ఐదుగురికి రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

డ్రైవింగ్ నిబంధనలు పాటించాలి

రాజమహేంద్రవరం సిటీ: వాహనాలు నడిపే వారంతా కచ్చితంగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వాడడం సామాజిక బాధ్యతగా గుర్తించి నప్పుడే విలువైన ప్రాణాలను కాపాడు కోవడం సాధ్యం అవుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ప్రకాష్‌బాబు తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులతో వాహనం నడిపే సమయంలో హెల్మెట్, సీటు బెల్టు ధారణపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ, వాహనాన్ని నడిపే ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వారిపై ఒక కుటుంబం ఆధారపడి ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లలకు వాహనాలు ఇచ్చే సందర్భంలో తగిన జాగ్రత్తలు చెప్పాలన్నారు. కొద్దిపాటి నిర్లక్ష్యం ఆ కుటుంబాలను చిన్నాభిన్నం చేయడమే కాకుండా , ఆర్థికంగా ఎంతో ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. లైసెన్స్ లేకుండా పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడమే కాకుండా అటువంటి వాహనాలను సీజ్ చేసి యజమానులపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. మన భద్రత మన చేతుల్లోనే ఉంది అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. జిల్లా ప్రజా రవాణా అధికారి కె.షర్మిల అశోక, డిపో మేనేజర్ షేక్ సబ్బుం, ఆర్టీసీ అధికారులు జి.రామకృష్ణ, పి.హరినాథ్‌రావు పాల్గొన్నారు.

ఇంటి నుంచే చదువు.. అందరికీ అనువు

- ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు వేళాయె
- పది, ఇంటర్ పూర్తి చేసే అవకాశం
- సాధారణ కోర్సులతో సమాన గుర్తింపు
- విడుదలైన నోటిఫికేషన్
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఈ నెల 28 గడువు

రాయవరం: రెగ్యులర్‌గా చదువుకోని వారికి ఇంటి దగ్గరే ఉంటూ చదువుకునే అవకాశం ఏపీ సార్వత్రిక విద్యాపీఠం కల్పిస్తోంది. అందుకుగాను నోటిఫికేషన్‌ను కూడా విడుదల చేసింది. వివాహమైన తర్వాత, పెద్ద వయస్సు వచ్చేసిన తర్వాత చదువుకోలేకపోయామే అని దిగులు పడే వారి కోసం ఓపెన్‌స్కూల్ విధానం అందుబాటులోకి వచ్చింది. రోజు వారీ కార్యక్రమాలకు ఆటంకం కలగకుండా పది, ఇంటర్ ఇంటర్ చదువుకోవచ్చు. రెగ్యులర్ ఎస్సెస్సీ, ఇంటర్‌లో కొన్ని సబ్జెక్టులు పూర్తి చేయలేక పోయినవారు ఉత్తీర్ణత పొందిన వాటిలోంచి గరిష్ఠంగా రెండు సబ్జెక్టుల మార్కులను బదలాయించుకుని మూడు సబ్జెక్టులతో మాత్రమే పరీక్షలు రాసే విధంగా రూపొందించిన ఈ కోర్సులకు ప్రవేశ ప్రకటన వెలువడింది. జిల్లా విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో నిర్వహించే సార్వత్రిక విద్య ప్రవేశాలకు దరఖాస్తులు బుధవారం నుంచి ఆహ్వానిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో 237 కేంద్రాలు
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అక్రియేటెడ్ ఇనిస్టిట్యూషన్స్(ఏఐ కేంద్రాలు) 237 ఉన్నాయి. కాకినాడ జిల్లాలో 94, తూర్పుగోదావరిలో 71, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 72 ఏఐ కేంద్రాలున్నాయి. ప్రవేశాలు పొందగోరేవారు అధ్యయన కేంద్రంలో ఏఐ కోర్డినేటర్ వద్ద దరఖాస్తు ఆన్‌లైన్ చేయించుకుని, ఏపీ ఆన్‌లైన్ సెంటర్‌లో ఫీజు చెల్లించాలి. ఉమ్మడి జిల్లాలో 237 స్టడీ సెంటర్ల ద్వారా ఈ విధానంలో ఏటా వేలాది మంది చదువుకునే అవకాశం లభిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం 1991లో ఏపీ ఓపెన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టింది.

ఏపీ సార్వత్రిక విద్యాపీఠం లోగో

ప్రవేశాలు ఇలా..
జూలై 31వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. అపరాధ రుసుం లేకుండా ఈ నెల 28వ తేదీ లోగా ఆన్‌లైన్ అడ్మిషన్ పొందవచ్చు. రూ.200 అపరాధ రుసుంతో ఈ నెల 29 నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు అడ్మిషన్ పొందవచ్చు. పదోతరగతికి జనరల్ పురుషులకు రిజిస్ట్రేషన్, అడ్మిషన్ ఫీజు కలిపి రూ.1,550, అన్ని వర్గాల స్త్రీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పీహెచ్‌సీ పురుషులకు రిజిస్ట్రేషన్+అడ్మిషన్ ఫీజు రూ.1,150 చెల్లించాలి. ఇంటర్‌లో జనరల్ పురుషులకు రూ.1,800, అన్ని వర్గాల మహిళలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ, మైనార్టీలు రూ.1,500 చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. పది, ఇంటర్‌కు రూ.200 చొప్పున ఫీజుకు అదనంగా అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఫీజుకు అదనంగా మీసేవ చార్జీ రూ.36 చెల్లించాలి.

అర్హతలు ఇవే..
ఎస్సెస్సీ కోర్సులో చేరేందుకు ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీ నాటికి 14 సంవత్సరాలు వయసు నిండి ఉండాలి. గరిష్ఠ వయోపరిమితి ఉండదు. చదవడం, రాయడం తెలిసి ఉండాలి. దరఖాస్తుతో పాటు టీసీ,


కాంటాక్ట్ క్లాసులో పాల్గొన్న విద్యార్థులు (ఫైల్)

రికార్డు షీటు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, ఇంటర్‌కు 10వ తరగతి మార్కుల జాబితా, ఎస్సెస్సీ టీసీని దరఖాస్తుతో పాటు అందజేయాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రం, దివ్యాంగులు ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాల్సి ఉంటుంది.

కనీసం 24 కాంటాక్టు తరగతులు
ఓపెన్ స్కూల్‌లో పది, ఇంటర్ అడ్మిషన్ పొందిన వారికి ప్రతి ఆదివారం, నెలలో రెండో శనివారం అధ్యయన కేంద్రాల్లో 30 కాంటాక్టు తరగతులు నిర్వహిస్తారు. కనీసం 24 కాంటాక్టు తరగతులకు హాజరైన వారిని మాత్రమే మార్చి/ఏప్రిల్ నెలల్లో నిర్వహించే పరీక్షలకు అనుమతిస్తారు. 10లో ప్రవేశం పొందాలనుకునేవారు గ్రూపు–ఎలో ఇంగ్లిషుతో పాటుగా తెలుగు/హిందీ/తమిళం/ఒరియా తీసుకోవచ్చు. గ్రూపు–బి లోని గణితం, సైన్స్, సోషల్ తీసుకోవాలి. ఇంటర్‌లో గ్రూపు–ఎలో ఇంగ్లిషుతో పాటుగా తెలుగు/హిందీ/తమిళం/ఒరియా తీసుకోవచ్చు. గ్రూపు–బి ప్రధాన సబ్జెక్టుల నుంచి మూడు సబ్జెక్టులతో కలిపి ఐదు సబ్జెక్టులతో ఇంటర్ పూర్తి చేసుకునే అవకాశం ఉంది. సార్వత్రిక పాఠశాలలో చేరే వారికి స్టడీ మెటీరియల్ సరఫరా చేస్తారు.

ఐదేళ్లలో పూర్తి చేయాలి
అభ్యాసకులు నిర్ణీత ఐదేళ్లలో తొమ్మిదిసార్లు పరీక్షలు రాసి ఉత్తీర్ణులవ్వాలి. ఇంటర్ పరీక్షలు రాసేవారు మాత్రం 10 పాసై రెండేళ్ల వ్యవధి ఉంటే ఐదు సబ్జెక్టులు ఒకేసారి రాసుకునే అవకాశం ఉంది. రెండేళ్ల వ్యవధి లేకపోతే నాలుగు సబ్జెక్టులు రాసి, రెండేళ్లు పూర్తయిన తర్వాత మిగిలిన ఒక సబ్జెక్టును రాసుకోవచ్చు. అడ్మిషన్ పొందిన అనంతరం ఐదేళ్లలో తొమ్మిది సార్లు పరీక్షలు రాసి ఉత్తీర్ణత పొందకపోతే తిరిగి కొత్తగా అడ్మిషన్ పొందాల్సి ఉంటుంది.

మార్కుల బదలాయింపు
నియత పాఠశాలల్లో 10వ తరగతి, ఇంటర్ చదివి ఉత్తీర్ణులు కాలేక పోతున్నవారు కూడా సార్వత్రిక పాఠశాలల్లో చేరి సులభంగా ఉండే సబ్జెక్టులను ఎంపిక చేసుకుని 10, ఇంటర్ పాసయ్యేందుకు అవకాశం ఉంది. రెగ్యులర్ ఎస్సెస్సీ, ఇంటర్ ఫెయిలైనప్పటి నుంచి ఐదేళ్ల లోపు సార్వత్రిక పాఠశాలలో చేరితే రెగ్యులర్ ఎస్సెస్సీ, ఇంటర్‌లో పాసైన సబ్జెక్టుల నుంచి ఏవైనా రెండు సబ్జెక్టుల మార్కులను బదలాయించుకునే వీలుంటుంది. పదిలో హిందీ మార్కులను మాత్రం బదలాయించరు. ఇలా బదలాయించుకున్న వారు మిగిలిన మూడు సబ్జెక్టుల పరీక్షలు రాస్తే సరిపోతుంది. మార్కులు బదలాయించుకునే వారు ఎస్సెస్సీకి అయితే సబ్జెక్టుకు రూ. 100, ఇంటర్‌కు అయితే రూ.150 చొప్పున అడ్మిషన్ సమయంలో అదనంగా చెల్లించాలి.

గత విద్యా సంవత్సరంలో ప్రవేశాలు ఇలా..

జిల్లా	పది	ఇంటర్
కాకినాడ	2,274	6,856
తూర్పుగోదావరి	2,877	4,818
కోనసీమ	1,426	5,731

సర్టిఫికెట్లకు గుర్తింపు ఉంది
సార్వత్రిక పాఠశాలలో చదివి ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు అందించే సర్టిఫికెట్లకు ప్రభుత్వ గుర్తింపు ఉంటుంది. ఇంటర్ ఉత్తీర్ణులైన వారు ఎంసెట్, డైట్‌సెట్ వంటి పరీక్షలతో పాటు ఇంటర్ అర్హతతో పొందే అన్ని ఉద్యోగాలకు అర్హులే.

నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి



కొత్తగా అడ్మిషన్ పొందగోరే అభ్యర్థులు నిర్ణీత గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలి. ఆసక్తి ఉన్నవారు, చిరు ఉద్యోగాలు చేస్తూ పదోన్నతులు పొందాలనుకునే వారికి సార్వత్రిక విద్య వరం లాంటిది. ఉపాధి, ఉన్నత చదువులకు ఉపకరిస్తుంది.
– పి.సాయివెంకటరమణ, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, ఏపీ సార్వత్రిక విద్యాపీఠం, అమలాపురం

యర్నగూడెంలో అగ్ని ప్రమాదం

- రూ.4 లక్షల ఆస్తినష్టం
- నిరాశ్రయమైన రెండు కుటుంబాలు
- పేలిన రెండు గ్యాస్ సిలిండర్లు

దేవరపల్లి: మండలంలోని యర్నగూడెంలో శుక్రవారం అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదంలో రెండు కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. గ్రామంలోని అడపా రాము, వృద్ధురాలు మహాలక్ష్మీ ఒకే ఇంటిలో నివాసం ఉంటున్నారు. శుక్రవారం ఉదయం రాము, భార్య గోవిందమ్మ పొలం పనులకు వెళ్లారు. మహాలక్ష్మీ ఉంటున్న ఇంటి నుంచి మంటలు వ్యాపించాయి. ఇది గమనించిన మహాలక్ష్మీ ఇంటిలోపల నుంచి బయటకు వచ్చి గట్టిగా అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చారు. అప్పటికే మంటలు ఎక్కువకావడంతో ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఇంటిలోని నగదు, బంగారం వస్తువులు, విలువైన సామాన్లు, రేషన్ కార్డు, ఆధార్ కార్డులు, ఇతర విలువైన పత్రాలు, టీవీ వంటి పరికరాలు కాలిబూడిదైనట్టు బాధితుడు రాము


ప్రమాదంలో దగ్ధమైన నివాసగృహం

తెలిపారు. నిడదవోలు అగ్నిమాపక అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదానికి కారణం విద్యుత్ షార్ట్ సర్క్యూటా?లేక గ్యాస్‌లీకా? అనేది నిర్ధారణ చేయవలసి ఉంది. పంచాయతీ, విద్యుత్, రెవెన్యూ అధికారులు చేరుకుని వివరాలు సేకరించారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయంగా 40 కిలోల బియ్యం అందజేశారు.

రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

పెదపూడి: అనపర్తి ద్వారపూడి గ్రామాల మధ్య రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని ఒక వ్యక్తి మృతదేహం పడి ఉంది. రాజమహేంద్రవరం జీఆర్‌పీ ఎస్సై లోవరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం ఉదయం మృతదేహాన్ని గుర్తించామన్నారు. మృతుని దగ్గర ఆగస్టు 1వ తేదీతో అనపర్తి నుంచి బలభద్రపురం వెళుతున్నట్లు బస్సు టికెట్ ఉందన్నారు.
మృతుని వయస్సు సుమారు 50 సంవత్సరాలు ఉంటుందన్నారు. మృతుడి దేహంపై నీలంరంగు ప్యాంటు, తెలుపురంగుపై నీలంరంగు చిన్న చిన్న గడులు గల ఫుల్ హ్యాండ్స్ చొక్కా ఉన్నాయన్నారు. మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో ఉంచారన్నారు. మృతునికి సంబంధించి ఏమైనా సమాచారం తెలిస్తే 94406 27551, 94914 44022 మొబైల్, 08332442821 ల్యాండ్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై–600032.
ఆఫీస్ చిరునామా: డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, పిరుగంటివారి వీధి, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible] తే.ది.9-11-2022 [illegible] (30-11-2022 [illegible]) [illegible] 2013 [illegible] చెన్నై–600032 [illegible] బ్రాంచ్ ఆఫీస్ రాజమండ్రి-2.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 [illegible] 2002 [illegible] సెక్షన్ 13(12) [illegible] శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible]
[illegible] సెక్షన్ 13(4) [illegible] 29.07.2024 తేదీన స్వాధీన పర్చుకున్నారు.

రుణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తము బకాయి	ఆస్తిని స్వాధీన పర్చుకొనిన తేది
1) తుమ్మ శ్రీనివాసు, తండ్రి. వెంకట రావు, [illegible] & T V R [illegible] డి.నెం.4-141, [illegible] -533238, తూర్పు గోదావరి జిల్లా. 2) తుమ్మ మంగ దేవి, భర్త. శ్రీనివాసు, డి.నెం.4-141, [illegible] -533238, తూర్పు గోదావరి జిల్లా. 3) తుమ్మ వెంకట రావు, తండ్రి. రామచంద్ర మూర్తి, [illegible] డి.నెం.4-141/1. [illegible] తూర్పు గోదావరి జిల్లా. 4) [illegible] వెంకట రామ కిషోర్, తండ్రి. నాగేశ్వర రావు, డి.నెం.3-84. [illegible] -533274.	లోన్ అకౌంట్ నెంబరు : RAJA4TF2108200008 కు రూ.46,68,027/- ([illegible]) డిమాండ్ నోటీసు తేది.30.01.2024	29.07.2024

దస్తావేజు నెం.7116/2021 [illegible]
షెడ్యూల్ నెం.01 : [illegible] దస్తావేజు నెం.10522/2014 ప్రకారం ఆస్తి : [illegible] డి.నెం.84-2-8, [illegible] ఆర్ ఎస్ నెం.410 [illegible] ఎకరా 12.00 [illegible] ఎకరా 8.08 [illegible] ఎకరా 1.00 [illegible] 1232.88 [illegible] 172.36 [illegible]. కొలతలు మరియు హద్దులు : తూర్పు : 40 [illegible] – 21.3 [illegible], దక్షిణం : [illegible] – 73.0 [illegible], పడమర : [illegible] – 21.3 [illegible], ఉత్తరం : [illegible] – 73.0 [illegible].
షెడ్యూల్ నెం.02 : [illegible] దస్తావేజు నెం.10525/2014 ప్రకారం ఆస్తి : [illegible] డి.నెం.84-2-8, [illegible] ఆర్ ఎస్ నెం.410 [illegible] ఎకరా 12.00 [illegible] ఎకరా 8.08 [illegible] ఎకరా 1.00 [illegible] 1232.88 [illegible] 172.36 [illegible]. కొలతలు మరియు హద్దులు : తూర్పు : 40 [illegible] – 21.3 [illegible], దక్షిణం : [illegible] – 73.0 [illegible], పడమర : [illegible] – 21.3 [illegible], ఉత్తరం : [illegible] – 73.0 [illegible].

[illegible] శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) [illegible]

తేది : 29.07.2024, స్థలం : రాజమండ్రి
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రెండు దుకాణాల్లో చోరీ

రాజానగరం: నియోజకవర్గ కేంద్రంగా ఉన్న రాజానగరంలో గత రాత్రి రెండు దుకాణాలలో చోరీ జరిగింది. షట్టర్లకు వేసిన తాళాలు వేసినట్టుగానే ఉండగా వాటిని బలవంతంగా పైకి ఎత్తి చోరీలకు పాల్పడ్డారు. స్థానిక కొత్తకాలనీకి సమీపంలో ఉన్న ఫ్లిప్‌కార్ట్ స్టోరేజ్ పాయింట్‌లో దుండగులు ప్రవేశించి రూ. 1.20 లక్షల నగదును దుండగులు అపహరించుకుపోయారు. నూకాలమ్మ గుడి పక్కనే ఉన్న గౌరవ్ ఎలక్ట్రికల్స్ దుకాణంలోకి చొరబడిన చోరులు రూ.25 వేల నగదును తీసుకుపోయారు. ఈ మేరకు కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పవన్ తెలిపారు. క్లూస్ టీమ్‌ని రప్పించి, దుండగుల కోసం గాలిస్తున్నామన్నారు. అర్ధరాత్రి సమయంలో జరిగిన ఈ రెండు చోరీలలో దుండగులు ఆయా ప్రాంతాలలో విలువైన పార్శిల్స్, ఎలక్ట్రానిక్ సామగ్రి ఉన్నా వాటి జోలికి వెళ్లకుండా నగదును మాత్రమే అపహరించారు. ఇదిలావుండగా గ్రామంలో పోలీసులు గతంలో సీసీ కెమెరాలను అమర్చారు కానీ ర్వహణ లేక ప్రస్తుతం అవి పని చేయటం లేదు.


చోరీ జరిగిన ఫ్లిప్‌కార్ట్ స్టోరేజ్ పాయింట్‌లో పరిసరాలను పరిశీలిస్తున్న క్లూస్ టీమ్

అయితే ఆ పరిసరాలలో ఉండే ప్రైవేట్ వ్యక్తులు, వ్యాపారాలు నిర్వహించే సీసీ కెమెరాలపైనే పోలీసులు కూడా ఆధారపడవలసి వస్తోంది.

అప్రెంటిస్‌షిప్ దరఖాస్తుల ఆహ్వానం

రాజమహేంద్రవరం సిటీ: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అప్రెంటిస్ షిప్ కోసం ఈ నెల 16వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చునని జిల్లా ప్రజా రవాణా అధికారి షర్మిలఅశోక శుక్రవారం ప్రకటనలో తెలిపారు. డీజిల్ మెకానిక్, ఎలక్ట్రీషియన్, మోటార్ మెకానిక్, వెల్డర్ ట్రేడ్‌లకు సంబంధించి దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవచ్చునని సూచించారు. రిజిస్ట్రేషన్ ఫారంతో పాటు పదో తరగతి, ఐటీఐ మార్కుల జాబి తా, ఆధార్, బయోడేటా, తపాలా చిరునామా, ఎస్సీ, ఎస్టీ, బీసి కుల ధ్రువీకరణ పత్రం జత చే యాలన్నా రు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ, విజయనగరంలో ఆగస్ట్ 27న నిర్వహిస్తారన్నారు. వివరాలకు 08992 –294906 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

OA.No.424 of 2024
Summons under sub-section (4) of Section 19 of Act, read with sub-rule (2A) of rule 5 of The Debts Recovery Tribunal (Procedure) Rules, 1993.
Union Bank of India,
JN Road Branch, Rajahmundry, East Godavari District
Vs
Mr.Gollamandala Raju

To,
Defendant-1: Mr.Gollamandala Raju, S/o Abbulu, D.No.85-5-37, Chakravarthy Grand, JN Road, Rajahmundry, East Godavari District-533103.
Defendant-2: Mr.Ambali Jeeva Ratnam, S/o Chintara, D.No.5.71, Kadimipuntha, Gumparu, Yelamanchili Mandal, West Godavari District-534266.

PAPER PUBLICATION
WHEREAS, OA No.424/2024 was listed before the Hon'ble Presiding Officer / Registrar on 07.08.2024
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under section 19 (4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.31,68,169.84/- (Application along with copies of documents etc annexed).
In accordance with sub section (4) of section 19 of the Act, you, the defendants are directed as under :-
i) To show-cause within thirty days of service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial no. 3A of the original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial no 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of this business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under senior no 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 07.08.2024 at 10.30 A.M failing the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of the Tribunal on this date: 03rd July, 2024.
Signature of the Officer Authorized to issue Paper Publication

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

OA.No.425 of 2024
Summons under sub-section (4) of Section 19 of Act, read with sub-rule (2A) of rule 5 of The Debts Recovery Tribunal (Procedure) Rules, 1993.
Union Bank of India,
JN Road Branch, Rajahmundry, East Godavari District
Vs
Miss Sayed Haleema Sadia

To,
Defendant-1: Miss Sayed Haleema Sadia, D/o Sayed Jafar ali, Chakravarthi Grand G-5, JN Road, Rajahmundry, East Godavari District-533103.
Defendant 2: Mrs.Sayed Mumtaz Begum, W/o Sayed Jafar ali, Chakravarthi Grand G-5, JN Road, Rajahmundry, East Godavari District-533103.

PAPER PUBLICATION
WHEREAS, OA No.425/2024 was listed before the Hon'ble Presiding Officer / Registrar on 07.08.2024
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under section 19 (4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.25,03,399.30/- (Application along with copies of documents etc annexed).
In accordance with sub section (4) of section 19 of the Act, you, the defendants are directed as under :-
i) To show-cause within thirty days of service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial no. 3A of the original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial no 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of this business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under senior no 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 07.08.2024 at 10.30 A.M failing the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of the Tribunal on this date: 05th July, 2024.
Signature of the Officer Authorized to issue Paper Publication

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

OA.No.427 of 2024
Summons under sub-section (4) of Section 19 of Act, read with sub-rule (2A) of rule 5 of The Debts Recovery Tribunal (Procedure) Rules, 1993.
Union Bank of India,
JN Road Branch, Rajahmundry, East Godavari District
Vs
Mr.Dasimsetti Karunakaran

To,
Defendant-1: Mr.Dasimsetti Karunakaran, S/o D.Venkateswara Rao, D.No.82/1/1, Kovvuri Arcade, A.V.Apparao Road, Rajahmundry, East Godavari District-533253.
Defendant-2: Mrs.Dasimsetti Naga Durga Rani, W/o Karunakaran, D.No.82/1/1, Kovvuri Arcade, A.V.Apparao Road, Rajahmundry, East Godavari District-533253.

PAPER PUBLICATION
WHEREAS, OA No.427/2024 was listed before the Hon'ble Presiding Officer / Registrar on 22.08.2024
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under section 19 (4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.24,92,524.89/- (Application along with copies of documents etc annexed).
In accordance with sub section (4) of section 19 of the Act, you, the defendants are directed as under :-
i) To show-cause within thirty days of service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial no. 3A of the original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial no 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of this business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under senior no 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 22.08.2024 at 10.30 A.M failing the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of the Tribunal on this date: 12th July, 2024.
Signature of the Officer Authorized to issue Paper Publication